క్లుప్తంగా

వేంకటేశ్వరస్వామికి విశేష పూజలు



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

దత్తిరాజేరు: దత్తి గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు కందాడ హరికృష్ణ ఆధ్వర్యంలో శనివారం విశేష పూజలు చేశారు. తెల్లవారు జామున స్వామివారికి మేలుకొలుపు నిర్వహించి, అనంతరం తులసి మాలలతో స్వామి వారిని అలంకరించారు.

జామి వైద్యాధికారిగా సామ్రాజ్యలక్ష్మి



డాక్టర్ సామ్రాజ్యలక్ష్మి

జామి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) వైద్యాధికారిగా సామ్రాజ్యలక్ష్మి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె ఎల్.కోట పీహెచ్‌సీ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన ఎస్.భాగ్యరేఖకు పూసపాటిరేగ మండలం రెల్లివలస పీహెచ్‌సీకి బదిలీ అయింది. బాధ్యత లు స్వీకరించిన అనంతరం వైద్యాధికారి సామ్రాజ్యలక్ష్మికి పీహెచ్‌సీ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

పథకాలు అందని వారిని గుర్తించాలి



గంట్యాడ: మాట్లాడుతున్న ఎంపీపీ హైమావతి

గంట్యాడ: ఇంటింటికీ వెళ్లి పథకాలు అందని వారిని గుర్తించడంతో పాటు, ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు మంజూరు చేసేందుకు 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎంపీపీ పీరుబండి హైమావతి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో శనివారం ఆమె సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో అర్హులై ఉండి, సాంకేతిక కారణాల వల్ల పథకాలు అందని వారు ఎవరైనా ఉన్నారా అని తెలుసుకోవాలని చెప్పారు. జూలై ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు అంతా కార్యక్రమంలో పాల్గొనాలని చెప్పారు. జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఎంపీడీఓ భానోజీరావు, తహసీల్దార్ ప్రసన్న రాఘవ, జేసీఎస్ కన్వీనర్ రామసూర్యం పాల్గొన్నారు.

కొత్త క్లబ్‌లు ఏర్పాటు చేయండి



మాట్లాడుతున్న వాకర్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సత్యం

శృంగవరపుకోట: కొత్త వాకర్స్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని పుణ్యగిరి వాకర్స్ క్లబ్ సభ్యులకు వాకర్స్ డిస్ట్రిక్ట్ –102 గవర్నర్ కర్రోతు సత్యం సూచించారు. ఎస్‌కోటలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'ఇక నడవండి- నడిపించండి' అనే సిద్ధాంతాన్ని పాటించాలన్నారు. శారీరక శ్రమ వల్ల చేకూరే ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. వాకర్స్ ఇంటర్‌నేషనల్ క్లబ్‌లో సుమారు ఆరుకోట్ల రూపాయల డిపాజిట్లు ఉన్నాయన్నారు. క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలకు మీరుఖర్చుచేసిన ఖర్చుకు బిల్లులు అందిస్తే నగదు చెల్లిస్తామన్నారు. అనంతరం క్లబ్‌కు సంబంధించిన ఇంటర్నేషనల్ మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. క్లబ్ సభ్యులు చిరంజీవి, విజయకుమార్, ఆర్.త్రినాథరావు, డబ్ల్యూ.ఎస్.శర్మ, సుబ్బారావు, పి.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ పెద్దకొడుకులా..



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోటలో పట్టణంలో రెండో రోజు శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలను వివరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, స్టేట్‌ఫోక్ అకాడమీ డైరెక్టర్ వాకాడ రాంబాబు, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు షేక్ రహ్మాన్, పుణ్యగిరి ట్రస్టుబోర్డు చైర్మన్ పి.రామకృష్ణ, పోతనాపల్లి సర్పంచ్ వెంకటరావు, జేసీఎస్ ఇన్‌చార్జ్ వాకాడ సతీష్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు అన్నివిధాలా ప్రోత్సాహం

- రైతే రాజు అనే నానుడిని సీఎం జగన్ నిజం చేశారు – ఎమ్మెల్యే కడుబండి

కొత్తవలస: అన్నదాతకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తూ, వారికి అండదండగా ఉంటోందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు అన్నారు. రైతులకు ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాయితీపై వరి విత్తనాల పంపిణీని ఎస్.కోట నియోజకవర్గ స్థాయిలో కొత్తవలస మేజర్ పంచాయతీ పరిధి బలిఘట్టం గ్రామంలో శనివారం ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతే రాజు అనే నానుడిని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిజం చేశారన్నారు. గడిచిన నాలుగేళ్లలో వేల కోట్ల రూపాయలను వ్యవసాయ రంగంపై ప్రభుత్వం ఖర్చు చేసిందని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల(ఆర్బీకే)ను ఏర్పాటు చేసి రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను గ్రామాల్లోనే అందిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు సాగుపెట్టుబడి సాయం, వైఎస్సార్ యంత్ర సేవా పథకం ద్వారా వ్యవసాయ యంత్రపరికరాలను అందిస్తున్నామని వివరించారు. రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడుబాబు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో విత్తనాల కోసం రైతులు నానాఅగచాట్లు పడేవా రని, రైతులు తెల్లవారు జామున క్యారేజీ పట్టుకొని మండల కేంద్రాల్లోని వ్యవసాయ కేంద్రాల వద్ద ఎండలో పడిగాపులు కాసేవారన్నారు. సీఎం జగన్ రైతు కష్టం తెలిసిన వ్యక్తి కావడంతో రైతుల కోసం ఎన్నో పథకా లు అమలు చేస్తుండడంతో పాటు సాగు సంబంధ సేవలన్నీ గ్రామాల్లోనే అందిస్తున్నారని అన్నారు. వ్యవసాయ శాఖ కొత్తవలస సబ్‌డివిజన్ సహాయ సంచాలకులు ఎల్.విజయ మాట్లాడుతూ 2023 ఖరీఫ్ సీజన్‌కు సంబందించి వేపాడ, ఎల్.కో ట, ఎస్.కోట, జామి,కొత్తవలస మండలాల్లో వరి సాధారణ విస్తీర్ణం 17,848 కాగా 7,782 క్వింటాళ్ల విత్తనాలు కేటాయించినట్లు తెలిపా రు. ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, కొత్తవలస మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ విరోతి కొండలరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, వైఎస్సార్‌సీపీ నాయకులు మేలాస్త్రి అప్పారావు, చెల్లయ్య, నాయుడు, ఎంపీడీఓ వై.పద్మజ, అయిదు మండలాల వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.



కొత్తవలస: వరి విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



గజపతినగరం రూరల్: ముచ్చర్లలో రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ తవుడు



వేపాడ: రామస్వామిపేటలో విత్తనాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ శర్మ ,తదితరులు

రైతు శ్రేయస్సే ధ్యేయం

గజపతినగరం రూరల్: రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ గార తవుడు అన్నారు. మండలంలోని ముచ్చర్ల గ్రామంలోని రైతు భరోసా కేంద్రం(ఆర్బీకే)లో రైతులకు రాయితీపై వరివిత్తనాలను శనివారం పంపిణీ చేశారు.వీఏఏ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సకాలంలో విత్తనాల పంపిణీ

వేపాడ: రైతులకు ప్రభుత్వం సకాలంలో విత్తనాలు, ఎరువులు సమకూర్చుతూ, సాగును ప్రోత్సహిస్తోందని రామస్వామిపేట సర్పంచ్ వడ్లమా ని శర్మ, సచివాలయ కన్వీనర్ ఎం.వెంకటరావు అన్నారు. రామస్వామిపేట ఆర్బీకేలో రైతులకు వరి విత్తనాలను శనివారం పంపిణీ చేశారు.

రీసర్వేతో భూ సమస్యలకు చెక్



మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాసరావు

లక్కవరపుకోట: వైఎస్సార్- జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర భూరీసర్వేతో ఎన్నోఏళ్లుగా పరిష్కారం కాని భూసమస్యలకు చెక్ చెప్పవచ్చని ఎంపీపీ గేదెల శ్రీనివాస రావు అన్నారు. నర్సంపేటలో భూరీసర్వేను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలన అనంతరం 1965 లో అప్పటి ప్రభుత్వం రీసర్వే చేసిందని, ఇన్నేళ్లకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి రీసర్వే చేయిస్తున్నారన్నారు. జెడ్పీటీసీ టి.వరలక్ష్మి,.తహసీల్దార్ జి. ఆదిబాబు, మండల సర్వేయర్ రామం,ఎంపీటీసీ స్వామినాయుడు,సర్పంచ్ కృష్ణ, స్థానికనాయకులు పాల్గొన్నారు.

రూ.32 లక్షలతో తాగునీటి బోర్లు

లక్కవరపుకోట: మండల పరిషత్ నిధులతో మండలంలోని పలు గ్రామాల్లో రూ.32లక్షలతో 27 తాగునీటి బోర్లను ఇటీవల ఏర్పాటు చేశామని ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు తెలిపారు. కళ్లేపల్లిలో తాగునీటి చేతి బోరును శనివారం ఆయన ప్రారంభించారు. కళ్లేపల్లి,రేగ సర్పంచ్‌లు గోకేడ ముసలనాయుడు, రావాడ నీలకంఠం, ఎంపీటీసీ బొడ్డు గణపతి, నాయకులు నక్క కృష్ణ, జెక్కాన సింహాద్రప్పడు, తూర్పాటి అప్పలరాజు పాల్గొన్నారు.

కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా బోధన

చీపురుపల్లిరూరల్: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ బడుల రూపురేఖలు మారాయని, కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతోందని వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు ఇప్పిలి అనంతం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరుతూ, పాఠశాలల్లో వసతులు, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వివరిస్తూ రామలింగాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు 'గడపగడపకు మనబడి' పేరుతో వినూత్న కార్యక్రమానికి శనివారం శ్రీకారం చుట్టారు. ఈ ర్యాలీని ఇప్పిలి అనంతం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. కోట్ల రూపాయలతో మన బడి నాడు-నేడు పేరిట ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించుకుందామన్నారు హెచ్‌ఎం జి.పద్మావతి, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ గొల్ల, సీఆర్పీ కంది రామకృష్ణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

మాజీ ఎమ్మెల్యే కుటుంబానికి పరామర్శ



సన్యాసినాయుడు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ సురేష్ బాబు, తదితరులు

గజపతినగరం: సీనియర్ రాజకీయ నాయకుడు, గజపతినగరం మాజీ ఎమ్మెల్యే తాడ్డి సన్యాసినాయుడు ఇటీవల మృతి చెందారు. గజపతినగరంలోని ఆయన కుటుంబ సభ్యులను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు శనివారం పరామర్శించారు. డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, మాజీ మంత్రి కొనతాల రామకృష్ణ, నారాయణమూర్తిరాజు,స్థానిక జెడ్పీటీసీ గార తవుడు, లోక్ సత్తా నాయకుడు బీశెట్టి బాబ్జి తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

కొలిక్కి వచ్చిన కొట్యాడ సమస్య

లక్కవరపుకోట: మండలంలోని కొట్యాడ గ్రామంలో ప్రభుత్వ భూమిలో రాత్రికి రాత్రి ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని రెండో రోజుల వ్యవధిలో రాత్రి వేళ గుర్తు తెలియని వ్యక్తులు కూలదీయడంతో ఉత్పన్నమైన సమస్య ఇరు వర్గాల సమన్వయంతో కొలిక్కి వచ్చింది. గ్రామ పెద్దలు తెలిపిన వివరాలు..అబేడ్కర్ విగ్రహం ఏర్పాటు, వెనువెంటనే కూల్చివేతపై గ్రామంలో ఘర్షణ వాతావరణం నెల్కొంది.కొంతమందిపై పోలీస్ కేసులు కూడా నమోదయ్యాయి. సర్పంచ్ కొట్యాడ దేవి ఆధ్వర్యంలో కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎర్రారామస్వామి, దళిత సంఘాల నాయకులు పేడ సూరిదేముడు, బోను వెంకటప్పారావు, గిరిడి వెంకటరావు, గ్రామ పెద్దల సమక్షంలో గ్రామానికి చెందిన ఇరువర్గాల దళితులతో శనివారం చర్చలు జరిపారు. పెద్దలు సర్దిచెప్పడంతో ఇరువర్గాల వారు ఏకాభిప్రాయానికి వచ్చారు. నూతనంగా నిర్మించనున్న రైతు భరోసా కేంద్రం పక్కనే అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు, ప్రస్తుతం విగ్రహం కూల్చిన ప్రదేశంలో బల్క్ మిల్క్ సెంటర్ నిర్మాణానికి, ఇప్పటి వరకు నమోదైన కేసులు రాజీ పడేందుకు ఇరువర్గాలు అంగీకరించాయి .దీంతో 15 రోజులుగా సాగుతున్న సమస్యకు పరిష్కారం లభించింది.

అభినందన



ఎస్పీ దీపికాపాటిల్ నుంచి ప్రశంసాపత్రం, రివార్డు అందుకుంటున్న కానిస్టేబుల్ రమేష్, ఎస్‌ఐ నవీన్‌పడాల్

ఆన్‌లైన్‌లో డబ్బులు మోసానికి సంబంధించిన కేసును పూణే వెళ్లి ఛేదించి, నగదు రికవరీ చేసిన బుధరాయవలస ఎస్‌ఐ సీహెచ్. నవీన్‌పడాల్, కానిస్టేబుల్ కె.రమేష్‌ను ఎస్పీ దీపికాపాటిల్ అభినందించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం వారిని సత్కరించి ప్రశంసాపత్రం, రివార్డు అందజేశారు. – మెరకముడిదాం

సంక్షిప్తంగా...

సమస్యల పరిష్కారంపై దృష్టి

వేపాడ: 'జగనన్నకు చెబుదాం' టోల్‌ఫ్రీ నంబర్‌కు అందిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆ సమస్యలకు తక్షణ పరిష్కారం చూపిం చాలని మండల ప్రత్యేకాధికారి పి.ఎస్.వి.లక్ష్మీనారాయణ అధికారులకు సూచించారు. పలుశాఖలకు సంబంధించి అందిన అర్జీలపై స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం సమీక్షించారు. రోజూ రెండుపూటలా జేకేసీ లాగిన్‌లో ఫిర్యాదులను చూడాలని, అర్జీలకు పరిష్కారం చూపి, సంబంధిత పత్రాన్ని ఫిర్యాదు దారుడికి అందజేయాలన్నారు. శాఖల వారీగా అభివృద్ధి పనుల ప్రగతిపై చర్చించారు. ఎంపీడీఓ బి.ఎ స్.ఎస్.కె.పట్నాయక్, ఎంఈఓ బాలభాస్కర రావు, ఉపాధి, ఐకేపీ, వైద్య, గృహనిర్మాణ, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

దేవాడలో నేత్రవైద్య శిబిరం

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలం దేవాడ గ్రామంలో సహాయ్ స్వచ్ఛంద సంస్థ, ఓఈయూ లైన్స్ కంటి ఆస్పత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా శనివారం నేత్రవైద్య శిబిరం నిర్వహించాయి. 85 మందికి వైద్యసిబ్బంది కంటి పరీక్షలు చేసి 26 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు శిబిరాన్ని సందర్శించారు.


విద్యార్థుల ఆందోళన

శృంగవరపుకోట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యార్థులు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేశారు. దేవీ జంక్షన్ వద్దకు విద్యార్థులు చేరుకొని నినాదాలు చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శ్రీహర్ష మాట్లాడుతూ రెండేళ్లుగా కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేయడం లేదన్నారు. గతంలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించేవారని, ప్రస్తుతం రద్దు చేయడంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు రిషి,రవి, నాయుడు,రాము పాల్గొన్నారు.

విచారణ

కొత్తవలస: మండల కేంద్రానికి చెందిన బోను కల్యాణ్అంబేడ్కర్ అనే వ్యక్తి 'జగనన్నకు చెబుదాం' టోల్‌ఫ్రీ నంబర్‌కు చేసిన ఫిర్యాదుపై జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) ఎల్.ఎస్.వి.శ్రీధర్‌రాజు క్షేత్రస్థాయిలో శనివారం విచారణ చేపట్టారు. తన ఇంటి కి తాగునీటి సౌకర్యం కల్పించాలని, మురుగు నీటికి కాలువ ఏర్పాటు చేయాలని కల్యాణ్అంబేడ్కర్ ఫిర్యాదులో పేర్కొన్నట్టు పంచాయతీ ఈఓ కన్నబాబు తెలిపారు. డీపీఓ మాట్లాడుతూ ఫిర్యాదు దారుడు ఇంటికి 60 అడుగుల దూరంలో తాగునీటి కుళాయి ఉందని వేరొక కుళాయి వేయలేమన్నారు. ప్రస్తుతం పంచాయితీలో వ్యక్తిగత కుళాయిలను ఏర్పాటు చేయలేదన్నారు. మురుగు నీటి కాలువ నిర్మాణానికి చుట్టుపక్క ఇళ్లవారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని, వారిని ఒప్పించి కాలువ ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామన్నారు.ఈఓపీఆర్డీ ధర్మారావు ఆయన వెంట ఉన్నారు.

సీహెచ్‌ఓకు బదిలీ



మాట్లాడుతున్న ఎంపీపీ చలంనాయుడు

దత్తిరాజేరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఎస్.సత్యనారాయణకు మెంటాడ బదిలీ అయిందని వైద్యాధికారి ఆనంద్‌కుమార్ శనివారం తెలిపారు. రామభద్రపురం నుంచి చిన్నికృష్ణ సీహెచ్‌ఓగా ఇక్కడికి బదిలీపై రానున్నారని పేర్కొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

బొండపల్లి: మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపీపీ చల్లా చలంనాయుడు అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ఎస్.వి.కె. దుర్గా ప్రసాద్ అధ్యక్షతన అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ పాఠశాలల్లో నాడు-నేడు రెండో విడత పనులను, సచివాలయ,రైతు భరోసా, వెల్‌నెస్ కేంద్రాల భవన నిర్మాణాలను తర్వగా పూర్తి చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఎరువులు,విత్తనాలను రైతులకు అందించాల్సి ఉందని చెప్పారు. తహసీల్దార్ ప్రసాదరావు,ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు సన్మానం



వలంటీర్లను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు,నాయకులు

దత్తిరాజేరు: వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా చినకాద గ్రామ సచివాలయం పరిధి చినకాద,కన్నాం గ్రామాల వలంటీర్లకు సచివాలయంలో శనివారం సన్మానించారు. ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్, సర్పంచ్ ఆవుగడ్డి ఈశ్వరమ్మ,వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, ఎంపీటీసీ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతతో విధులు నిర్వర్తించండి

గజపతినగరం: అన్ని శాఖల అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, సమస్యలను సకాలంలో పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి పి.రమేష్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందించేందుకు వ్యవసాయశాఖ సిబ్బంది సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ భవననిర్మాణాలను పూర్తిచేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓ కిశోర్ కుమార్, తహసీల్దార్ ఎం.అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు 'జగనన్న సురక్ష'



గజపతినగరం: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలి
- ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

గజపతినగరం: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వచ్చే నెల 1వ తేదీ నుంచి గడపగడపకు తీసుకెళ్లాలని, వలంటీర్లు, గృహసారథులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యమై ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య కోరారు. గజపతినగరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ ఇంటి తలుపుతట్టి విద్యార్థులు, రైతులకు అవసరమైన ధ్రువపత్రాలు, సేవలు అందజేయడమే జగనన్న సురక్ష కార్యక్రమ లక్ష్యమన్నారు. గ్రామాలకు వచ్చే తహసీల్దార్, ఎంపీడీఓలతో కూడిన బృందాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమ తీరును క్షేత్ర స్థాయిలో తనతో పాటు ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తారన్నారు. రూపాయి చెల్లించకుండా 11 రకాల ధ్రువపత్రాలు పొందవచ్చన్నారు. త్వరలో లింగావలస, గడబవలస, ఎం.గుమడాం, వసంత, అన్నంరాజుపేట, కనిమెరక, దేవుపల్లి తదితర గ్రామాల రోడ్ల పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. గతంలో టీడీపీ నేతలు దోచుకోవడం, దాచుకోవడానికే మొగ్గుచూపి ప్రజలను కష్టాలకు గురిచేశారన్నారు. ఆయన వెంట ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు, పార్టీ నాయకుడు నారాయణమూర్తిరాజు, జెడ్పీటీసీ సభ్యుడు గారతవుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, వ్యవసాయసలహా మండలి అధ్యక్షుడు సామంతుల పైడిరాజు, బెల్లాన త్రినాథరావు, పి.నారాయణమూర్తి, దొగ్గదేవుడు బాబు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి



దత్తిరాజేరు: గడసాంలో లబ్ధిదారులతో మట్లాడుతున్న హౌసింగ్ డీఈ సత్యనారాయణ



బొండపల్లి: దేవుపల్లిలో గృహ లబ్ధిదారులతో అధికారులు



వేపాడ: పాటూరులో నిర్మాణం పూర్తయిన ఇంటిని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ, తదితరులు



కొత్తవలస : అప్పన్నదొరపాలెంలో లబ్ధిదారులతో సమావేశమైన అధికారులు

దత్తిరాజేరు/ బొండపల్లి/వేపాడ/ కొత్తవలస: నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న లేఅవుట్లతో పాటు సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలను తర్వితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు అధికారులు సూచించారు. శనివారం హౌసింగ్ డేలో భాగంగా దత్తిరాజేరు మండలం గడసాం జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను హౌసింగ్ డీఈ సత్యనారాయణ, బొండపల్లి మండలం దేవుపల్లి లేఅవుట్‌లో నిఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్, కొత్తవలస మండలం అప్పన్నదొరపాలెంలో మండల ప్రత్యేకాధికారి వై.పాపారావు, వేపాడ మండలం పాటూరులో గృహ నిర్మాణాలను మండల ప్రత్యేకాధికారి పి.ఎస్.వి.లక్ష్మీనారాయణ ఇతర అధికారులు పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ గృహనిర్మాణాలకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తోందని, ఇసుక, సిమెంట్ అందిస్తుండడంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తోందని చెప్పారు. అవసరమైన వారు డ్వాక్రా సంఘ సభ్యుల పేరిట ఐకేపీలో రూ.35 వేల రుణం పొందవచ్చన్నారు. దత్తిరా జేరు ఏఈ శ్రీనివాసరావు, గడసాం వైఎస్సార్‌సీపీ నాయకుడు నేతేటి వెంకటరమణ, బొండపల్లి హౌసింగ్ ఏఈఈ బి.వి.రమణరాజు, పీఆర్ జేఈఈ కృష్ణమూర్తి, ఏపీఓ కృష్ణవేణి, ఏపీఎం కె.సులోచనాదేవి, వేపాడ ఎంపీడీఓ బి.ఎస్.ఎన్.కె. పట్నాయక్, తహసీల్దార్ కె.ప్రసన్నకుమార్, ఏఈ అప్పలనాయుడు, కొత్తవలస తహసీల్దార్ శ్రీనివాసమిశ్రా, డీటీ రమేష్, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సన్యాసినాయుడు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' సర్వే ప్రారంభం



చీపురుపల్లిరూరల్: రామలింగాపురంలో సర్వే చేస్తున్న తహసీల్దార్ సురేష్,వలంటీర్లు, సచివాలయ సిబ్బంది



దత్తిరాజేరు: చౌదంతివలసలో సర్వే చేస్తున్న ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు, తదితరులు

చీపురుపల్లిరూరల్: మండలంలోని రామలింగాపురం, రావివలస గ్రామాల్లో 'జగనన్న సురక్ష' సర్వే శనివారం ప్రారంభమైంది. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రా లు, కొత్త రేషన్‌కార్డులు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు తదితర ధ్రువపత్రాలు అవసరమైన వారి పేర్లను నమోదు చేసుకున్నారు. సర్వేను తహసీల్దార్ ఎం.సురేష్, ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు, ఈఓపీఆర్డీ అన్నపూర్ణాదేవి పరిశీలించారు.

చౌదంతివలసలో..

దత్తిరాజేరు: ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు తన స్వగ్రామం చౌదంతివలసలో 'జగనన్న సురక్ష'సర్వేను తహసీల్దార్ గురుమూర్తి, పంచాయతీ కార్యదర్శి శివరామకృష్ణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో కలిసి శనివారం నిర్వహించారు. వివిధ ధ్రువపత్రాలు అవసరమైన వారు, పథకాలు అందని వారు పేర్లను నమోదు చేసుకున్నారు.

బొద్దాంలో...

వేపాడ: మండలంలోని బొద్దాం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి పద్మావతి నేతృత్వంలో 'జగనన్న సురక్ష' కార్యక్రమంపై ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు. ఎంపీటీసీ పిల్లా లక్ష్మి, ఉప సర్పంచ్ ఎస్.వి.వెంకటరమణ, గ్రామపెద్ద ఎర్రా సన్యాసిరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జామి మండలంలో 1 నుంచి..

జామి: మండలంలో జూలై 1 వ తేదీ నుంచి 21 వరకు 'జగనన్న సురక్ష 'కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ సతీష్ శనివారం షెడ్యూల్ ప్రకటించారు. 1న విజినిగిరి, తాండ్రంగి, 4న అట్టాడ, వెన్నె, 5న ఏ.ఆర్.పేట, వి.ఆర్.పాలెం, 7న ఎం.కె.వలస, కుమరాం, 11న కలగాడ, లొట్లపల్లి, 12న చింతాడ,భీమసింగి, 14న ఆర్.బి.పురం, జె.డి.వలస,18న జాగరం, జామి సచివాలయం-1, 19న అలమండ సచివాలయం-1, జామి సచివాలయం-2 ,21న అలమండ సచివాలయం- 2, జామి సచివాలయి-3ల్లో సమావేశాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

వేపాడ షెడ్యూలు ఇలా...

వేపాడ: మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమ నిర్వహణ షెడ్యూలును ఎంపీడీఓ బి.ఎస్.ఎన్.కె పట్నాయక్ శనివారం విడుదల చేశారు. ఎంపీడీఓ పట్నాయక్, తహసీల్దార్ కె.ప్రసన్నకుమార్ నేతృత్వంలో రెండు బృందాలు సర్వేను పర్యవేక్షిస్తాయి. జూలై 1న పాటూరు, బొద్దాం, 4న జాకేరు, శింగరాయి, 6న దబ్బిరాజుపేట,ఆతవ, 10న వేపాడ, వల్లంపూడి, 12న వావిలపాడు, వీలుపర్తి, 14న ఎస్.కె.ఆర్‌పురం, నల్లబిల్లి, 17న బల్లంకి, బానాది, 19న సోంపురం, కుమ్మపల్లి, 21న కొండగంగుబూడి, రామస్వామిపేట సచివాలయాల్లో సమావేశాలు ఉంటాయని తెలిపారు.